ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రభుత్వం రేపు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

2. నిరాహార దీక్షలో ఉన్న సామాజిక ఉద్యమకర్త సోనమ్ వాంగ్ చుక్ ని ఈరోజు ఆసుపత్రికి తరలించారు.

3. భారత అంతరిక్ష రంగంలో తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్ 1 ని ఈరోజు విజయవంతంగా ప్రయోగించారు.

4. ఫీఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ లో ఈ రోజు మూడో స్థానం కోసం మ్యాచ్ జరుగుతుంది, జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ లో పీ వీ సింధు మహిళల సింగిల్స్ ఫైనల్ కి చేరుకున్నారు.

**MONSOON SESSION-MEETING:**

సోమవారం నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం రేపు సర్వపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్‌లోని ఉభయ సభలు సజావుగా సాగేలా చూసేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరనుంది. వర్షాకాల సమావేశాలు సోమవారం నుండి ప్రారంభమై వచ్చే నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ సమావేశాల కాలంలో పలు ముఖ్యమైన చట్టాలను చర్చకు ఆమోదం కోసం చేపట్టేలా షెడ్యూల్ చేశారు.

NSD

**RAJNATH – TERRORISM:**

భారతదేశానికి ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ (సహించేది లేదనే విధానం) అనేది కేవలం ఒక ప్రకటన మాత్రమే కాదని, అది ఒక దృఢమైన కార్యాచరణ అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

స్పష్టం చేశారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన 'ఫోర్సెస్ ఫస్ట్ కాన్క్లేవ్'లో ఆయన మాట్లాడుతూ, భారతదేశం ఉగ్రవాదులను తన గుమ్మం వద్దే కాకుండా, అవసరమైతే వారి స్థావరాలలోకి ప్రవేశించి మరీ మట్టుబెడుతుందని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచమంతా దీనిని చూసిందని, సాంకేతిక యుద్ధ విన్యాసాలకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో ఆకాశ్తీర్, ఆకాశ్ క్షిపణి వ్యవస్థ బ్రహ్మోస్‌తో పాటు అనేక ఇతర అత్యాధునిక రక్షణ పరికరాలు, అధునాతన క్షిపణి వ్యవస్థలను ఉపయోగించినట్లు మంత్రి వివరించారు.

గత పన్నెండేళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం రక్షణ రంగాన్ని పునరుద్ధరించడం బలోపేతం చేయడాన్ని తన అగ్ర ప్రాధాన్యతలలో ఒకటిగా మార్చుకుందని రక్షణ మంత్రి హైలైట్ చేశారు. భారతదేశ రక్షణ సన్నద్ధతను బలోపేతం చేయడమే కాకుండా, రక్షణ అవసరాల కోసం ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని ఆయన పేర్కొన్నారు. సాయుధ దళాల ఆధునీకరణ కోసం కేటాయించిన బడ్జెట్‌లో 75 శాతాన్ని భారతీయ పరిశ్రమల నుండి కొనుగోలు చేయడానికి రిజర్వ్ చేసినట్లు మంత్రి తెలిపారు. దేశంలో రక్షణ ఉత్పత్తికి సరికొత్త ఊపును, బలాన్ని ఇచ్చే విధంగా ఈ ఏడాది ప్రభుత్వం సరికొత్త 'డిఫెన్స్ అక్విజిషన్ ప్రొసీజర్' ను ప్రవేశపెట్టనుందని ఆయన వెల్లడించారు. 2014లో దాదాపు 40 వేల కోట్ల రూపాయలుగా ఉన్న దేశ రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు దాదాపు ఒక లక్షా 78 వేల కోట్ల రూపాయల రికార్డు స్థాయికి చేరుకుందని రక్షణ మంత్రి చెప్పారు. ఈ ఏడాది రక్షణ ఉత్పత్తిలో రెండు లక్షల కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు.

NSD

**REV. WANGCHUK-HOSPITAL SHIFT:**

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను అవసరమైన వైద్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు క్షీణిస్తున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిపుణులైన వైద్యుల సలహా మేరకు మిస్టర్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి మార్చినట్లు న్యూఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సచిన్ శర్మ తెలిపారు. మిస్టర్

వాంగ్‌చుక్ గత కొన్ని రోజులుగా జంతర్ మంతర్ వద్ద ఉపవాస దీక్ష చేస్తున్నారు. మరోవైపు, సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చారు బాంబ మాట్లాడుతూ.. ప్రస్తుతం వాంగ్‌చుక్ నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉన్నారని, ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఆయన పూర్తి స్పృహతో ఉన్నారని ఆయన శరీరానికి సంబంధించిన అన్ని ముఖ్యమైన పారామితులు స్థిరంగా ఉన్నాయని డాక్టర్ బాంబ స్పష్టం చేశారు.

NSD

**AMITH SHAH-WB VISIT:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు పశ్చిమ బెంగాల్‌లోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న జుమాగచ్‌లోని బీఎస్ఎఫ్ ( BSF) 18వ బెటాలియన్ సరిహద్దు అవుట్‌పోస్ట్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా మిస్టర్ షా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడతారు, అలాగే 'ప్రహరీ సమ్మేళనం'లో ప్రసంగిస్తారు. దీనితో పాటు ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, బీఎస్ఎఫ్‌కు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. పశ్చిమ బెంగాల్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం కేంద్ర హోంమంత్రి నిన్న రాత్రి సిలిగురిలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి స్వాగతం పలికారు.

NSD

## JITENDRA-PLENARY SESSION:

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు న్యూఢిల్లీలో జరగనున్న 'పెన్షన్ లిటిగేషన్' (పెన్షన్ వివాదాలు) పై 2వ జాతీయ వర్క్‌షాప్ ప్లీనరీ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భాగస్వాములందరి మధ్య మరింత మెరుగైన సమన్వయాన్ని పెంపొందిస్తూ, పెన్షన్ వివాదాల నిర్వహణను మెరుగుపరచడం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ వర్క్‌షాప్ పునరుద్ఘాటిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

అన్ని మంత్రిత్వ శాఖలు విభాగాలకు చెందిన నోడల్ అధికారులు, ప్యానెల్ కౌన్సిల్స్ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటారు.

NSD

**VIKRAM ONE-PM**:

హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్ క్లాస్ రాకెట్ **విక్రమ్-1**ను ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోట సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించారు. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో ఇది మరో కీలక మైలురాయిగా నిలిచింది. సాంకేతిక కారణాలతో తొలుత 35 నిమిషాల పాటు వాయిదా పడిన ప్రయోగం ఈ మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు జరిగింది. **'మిషన్ ఆగమన్'** పేరుతో చేపట్టిన ఈ ప్రయోగంలో సాంకేతిక పేలోడ్లతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ చేతిరాతలో రాసిన **'వందేమాతరం'** ప్రత్యేక పోస్టుకార్డు, ఇతర జ్ఞాపికలను అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్ ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరీక్షించనున్నారు.

అంతకుముందు, స్కైరూట్ ఏరోస్పేస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఇటువంటి ప్రయోగాలు యువతలోని ప్రతిభ, పట్టుదల, పారిశ్రామిక స్ఫూర్తిని చాటిచెబుతాయని, మన అంతరిక్ష రంగ సంస్కరణలు, ఆవిష్కరణలకు కొత్త అవకాశాలను సృష్టిస్తాయని మోదీ పేర్కొన్నారు.

NSD

**REV UN-PoJK UNREST:**

పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ ( PoJK) లో సాగుతున్న అశాంతి ఆందోళనలపై యునైటెడ్ నేషన్స్ మానవ హక్కుల సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది, అలాగే నిరసనకారుల మరణాలపై దర్యాప్తు జరపాలని పిలుపునిచ్చింది. యునైటెడ్ నేషన్స్ మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో జరగనున్న ప్రాంతీయ ఎన్నికల నేపథ్యంలో పాకిస్థాన్ అధికారులు సంయమనం పాటించాలని, ప్రాథమిక హక్కులను రక్షించాలని హింసకు బాధ్యులైన వారిని జవాబుదారీలుగా చేయాలని డిమాండ్

చేశారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో ఆయన శాంతిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు పెరుగుతున్న రాజకీయ అశాంతి కారణంగా గత నెల నుండి జరిగిన ప్రదర్శనలలో డజన్ల కొద్దీ ప్రజలు మరణించారు.

NSD

**DAY BADMINTON-JAPAN OPEN**:

టోక్యోలో జరుగుతున్న జపాన్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి. సింధు ఈ రోజు ఘన విజయం సాధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. మ్యాచ్ రెండవ సెట్ జరుగుతుండగా ఆమె ప్రత్యర్థి, ప్రపంచ నంబర్ 4 క్రీడాకారిణి అయిన చైనాకు చెందిన చెన్ యుఫెయ్ ఆట నుండి తప్పుకోవడంతో (రిటైర్డ్) సింధు ఫైనల్‌కు అర్హత సాధించింది. అంతకుముందు జరిగిన మొదటి సెట్‌ను సింధు 21-19తో గెలుచుకోగా, రెండవ సెట్‌లో 15-10తో ఆధిక్యంలో ఉన్న సమయంలో చైనా క్రీడాకారిణి తప్పుకుంది.

NSD

**ఫిఫా (FIFA) ప్రపంచ కప్:**

ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా ఈ రాత్రి మయామి స్టేడియంలో యూరప్ ప్రత్యర్థులు ఫ్రాన్స్ ఇంగ్లాండ్ జట్లు మూడో స్థానం కోసం జరిగే ప్లే-ఆఫ్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఈ రాత్రి 02:30 గంటలకు ప్రారంభం కానుంది. ప్రపంచ కప్ టోర్నమెంట్ యొక్క రెండవ ఎడిషన్ అయిన 1934 నుండి ఈ మూడవ స్థాన ప్లే-ఆఫ్ మ్యాచ్ కొనసాగుతోంది, కేవలం 1950 ఎడిషన్ మాత్రమే ఇందుకు మినహాయింపుగా నిలిచింది. మరోవైపు, రేపు రాత్రి న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగే ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్స్‌లో అర్జెంటీనా స్పెయిన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 12:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**బీసీసీఐ (BCCI) - రోహిత్ శర్మ**:

భారత క్రికెట్ జట్టులో రోహిత్ శర్మ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ( BCCI) తోసిపుచ్చింది. లండన్‌లోని లార్డ్స్‌లో రేపు ఇంగ్లాండ్‌తో జరిగే

సిరీస్ నిర్ణయాత్మక మూడో  చివరి వన్డే తర్వాత కూడా ఆయన భారతదేశం తరపున ఆడటం కొనసాగిస్తారని స్పష్టం చేసింది. లార్డ్స్ వన్డే రోహిత్‌కు చివరి అంతర్జాతీయ మ్యాచ్ కావచ్చు అనే ప్రచారాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తిరస్కరించారు.

NSD

**గార్ఫీల్డ్ సోబర్స్ కన్నుమూత:**

వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ తన 89వ ఏట కన్నుమూశారు. ఈ పురాణ క్రికెటర్ మరణాన్ని ఆయన కుమారుడు డేనియల్ ధృవీకరించారు. క్రికెట్ చరిత్ర చూసిన అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరైన సోబర్స్, మార్చి 1954 నుండి ఏప్రిల్ 1974 మధ్య కాలంలో 93 టెస్టులు ఆడి 57.78 సగటుతో 26 శతకాలు, 30 అర్ధ శతకాల సాయంతో 8,032 పరుగులు చేశారు.

NSD

**ALL-PARTY MEETING**

The government has convened an all-party meeting tomorrow ahead of the Monsoon Session of the Parliament beginning on Monday. During the meeting, the government will seek cooperation from all political parties to ensure the smooth functioning of both Houses of Parliament. The Monsoon Session will commence from Monday and continue till 13th of next month. During the session, several important legislation are scheduled to be taken up for discussion and passage.

**SANJIO DP-I 18.07.2026**

**RAJNATH - TERRORISM**

Defence Minister Rajnath Singh has said that for India, zero tolerance against terrorism is not merely a statement but a firm line of action. Speaking at the Forces First Conclave in New Delhi today, Mr Singh said that India will strike terrorists not only at its doorstep but, if necessary, by entering their hideouts. He added that the entire world witnessed this during Operation Sindoor and it was a remarkable example of technological warfare. Mr Singh said the operation involved the use of advanced missile systems, including Akashteer, the Akash missile system and BrahMos, along with several other state-of-the-art defence equipment.

**(Byte - Rajnath Singh)**

The Minister highlighted that over the past twelve years, the Narendra Modi government has made the revival and strengthening of the defence sector

one of its top priorities. Mr Singh noted that the government had resolved not only to strengthen India's defence preparedness but also to reduce the country's dependence on imports to meet its defence requirements. The Minister said that 75 per cent of the budget earmarked for the modernisation of the Armed Forces has been reserved for procurement from Indian industry. He added that the government will introduce a new Defence Acquisition Procedure this year, which will provide fresh momentum and strength to defence production in the country.

**(Byte - Rajnath Singh)**

The Defence Minister said that the country's defence production has reached a record level of nearly one lakh 78 thousand crore rupees, compared to around 40 thousand crore rupees in 2014. He said that the government has set a target of surpassing the milestone of two lakh crore rupees in defence production this year.

**<><>DIPENDRA/1148**

**SANJIO DP-I 18.07.2026**

**REV. WANGCHUK-HOSPITAL SHIFT**

Activist Sonam Wangchuk has been taken to a government hospital for essential medical care. Deputy Commissioner of Police of New Delhi, Sachin Sharma said Mr Wangchuk has been shifted as per orders of the Delhi High Court and on expert medical advice due to his deteriorating health condition. Mr Wangchuk has been on a fast at Jantar Mantar for several days. Meanwhile, Medical Superintendent of Safdarjung Hospital, Dr Charu Bamba, said that Mr Wangchuk is under continuous medical observation and receiving treatment. Dr Bamba added that he is fully conscious and all his vital parameters are stable.

**<<<>>> SAKLEN/1149**

**SHUKLA::KAVITA DP-I 17.07.2026**

**NT.AMIT SHAH - WB VISIT**

Union Home Minister Amit Shah has arrived in West Bengal on a three-day visit. He was received by West Bengal Chief Minister Suvendu Adhikari on his arrival at Bagdogra Airport in Siliguri tonight. Tomorrow, Mr. Shah will visit the BSF's 18th Battalion at Seema Chowki in Jumagachh, where he will address a Prahari Sammelan, participate in a plantation drive, lay foundation stones, inaugurate several development projects and interact with BSF personnel. Later, the Home Minister will hold a series of high-level meetings at Uttar Kanya in Siliguri. The meetings will review various administrative matters, the implementation of the new criminal laws in West Bengal, and the status of birth and death registration. Later in the evening he will leave for Kolkata. On Sunday, Mr. Shah will chair a meeting on the law and order situation in West Bengal. He will also inaugurate the newly constructed Word Museum at the National Library

in Kolkata. Later, the Union Home Minister will lay the foundation stone for Amul Bengal Dairy's new curd manufacturing plant.

**<><>CB/PTI/SANDIPON DASGUPTA/ KOLKATA/MAIL/0110 HRS**

**SWATI MP-I 18.07.2026**

**JITENDRA-PLENARY SESSION**

Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh will address the plenary session of 2nd National Workshop on Pension Litigation in New Delhi today. The Ministry said, the workshop reiterates Government's commitment for improving pension litigation management ensuring greater coordination amongst all stakeholders. Nodal Officers and Panel Counsels of all Ministries and Departments will attend the workshop. <><><>**CB/PRIYA/RISHU/1533 HRS**

**SWATI DP-I 18.07.2026**

**VIKRAM ONE-PM**

India's first private orbital rocket Vikram-1, developed by Hyderabad-based Skyroot Aerospace, is all set for its maiden test flight today as part of `Mission Aagaman'. The lift-off is scheduled for 11.30 am Indian Standard Time from the first launchpad at the Satish Dhawan Space Centre at Sriharikota in Andhra Pradesh. The launch will mark the first flight of an orbital-class rocket fully designed and developed by an Indian private company from domestic soil. Vikram-1 is named in honour of Father of the Indian space program Dr Vikram Sarabhai.

Prime Minister Narendra Modi described the mission as a historic new chapter in India's space journey. He noted that the four-stage rocket has been designed to provide rapid and on-demand launch services. In a social media post, the Prime Minister said the mission reflects the talent, determination and entrepreneurial spirit of the country's youth, while showcasing how India's space sector reforms are unlocking new opportunities for innovation and enterprise.

Mr Modi extended his best wishes to the entire Skyroot Aerospace team for a successful launch. He also wished that Vikram-1 soars high, creates history and inspires a new generation of innovators. The Prime Minister further urged citizens, especially the youth, to follow this historic mission and join in wishing Team Skyroot success by using the hashtag **#IndiaWithVikram1**.

**CB/SAKLEN/0859 HRS**

**SWATI MP-II 18.07.2026**

**REV UN-PoJK UNREST**

The United Nations Human Rights agency has voiced concern over the wave of unrest in Pakistan-occupied Jammu and Kashmir (PoJK**), calling for investigations into deaths of protesters**. In a statement, UN High Commissioner for Human Rights Volker Turk urged Pakistani authorities to exercise restraint, protect fundamental rights, and ensure accountability for reported violence ahead of regional elections at the end of the month. Mr Turk appealed for calm as tensions continue to rise across the region. **According to the UN, dozens of people have reportedly been killed since last month during demonstrations linked to growing political unrest ahead of the elections.** The High Commissioner called for prompt, thorough and impartial investigations into all deaths that have occurred due to the unrest.

Mr Turk also expressed concern over Pakistan's decision to ban the Jammu Kashmir Joint Awami Action Committee (JKJAAC), the organisation leading the protest movement, under anti-terrorism laws. The JKAAC, which includes traders, transporters, students, lawyers and civil society activists, was outlawed on allegations of threatening public order and security, while several of its leaders were subsequently arrested.

The UN warned that criminalising a civil society movement and imposing sweeping restrictions on public gatherings raise serious concerns about violations of the rights to freedom of expression, peaceful assembly and association. Calling for adherence to international human rights standards, the High Commissioner said detained JKJAAC leaders must be granted immediate access to legal counsel and their families.

Mr Turk also criticised restrictions on internet access imposed across parts of the territory, saying communication blackouts disproportionately undermine the right to freedom of expression, including the ability to seek, receive and share information during a period of heightened tensions. The United Nations urged authorities to restore full internet connectivity throughout the region. <><><>**CHIRAG/ANI/0625 HRS**

**SANJIO DP-II 18.07.2026**

**DAY BADMINTON-JAPAN OPEN**

In Badminton, Indian shuttler and two-time Olympic medallist PV Sindhu stormed into the Women's Singles final of Japan Open in Tokyo today. She entered the final after her opponent and World Number 4, Chen Yu Fei of China retired during the second set of the match. Sindhu won the first set 21-19 and was leading in the second set 15-10, when her Chinese rival got retired. The victory marks another milestone in Sindhu's impressive comeback this season. The 31-year-old began 2026 as World No. 18 and has climbed back to World No. 9. Sindhu will face Japan's Akane Yamaguchi in tomorrow's final as she bids for

the Japan Open title. Earlier, Sindhu reached the semifinals after Japan's Nozomi Okuhara withdrew before their quarterfinal match. This is her first Super 750 final since returning to top form. She has now reached three semifinals this season, including the Malaysia Open Super 1000 and the Australian Open Super 500. **<><><>NEELAM/CB/NET/1053 HRS**

**SWATI MP-II 18.07.2026**

**FIFA-THIRD SPOT MATCH**

In FIFA World Cup, European rivals France and England will lock horns in the third-place playoff match at the Miami Stadium tonight. The match is scheduled to begin at 02:30 AM, Indian Standard Time. France's World Cup campaign came to an end after a semi-final defeat against Spain. However, Kylian Mbappe has been a standout performer for the French side, scoring eight goals and providing three assists. He will look to add to his tally against England and strengthen his position in the Golden Boot race. England, on the other hand, will aim to secure its best World Cup finish since lifting the trophy 60 years ago. The team suffered a 2-1 defeat to defending champions Argentina in the semi-finals. Harry Kane and Jude Bellingham have been England's key goal scorers, with six goals and one assist each.. The third-place playoff match has been part of the World Cup since 1934, the second edition of the tournament, with the 1950 edition being the only exception.

Meanwhile, Argentina and Spain will face each other in the finals of FIFA World Cup at the New York-New Jersey Stadium on tomorrow night. The match will begin at 12:30 am Indian Time.

**CHIRAG/NET/0525 HRS**

**SWATI MP-II 18.07.2026**

**BCCI-ROHIT SHARMA**

The Board of Control for Cricket in India (BCCI) has dismissed media reports speculating about Rohit Sharma's future in the Indian Cricket Team, stating that he will continue to play for India after the series-deciding third and final ODI against England at Lord's in London tomorrow. BCCI Secretary Devajit Saikia has rejected the speculations that the Lord's ODI could be Rohit's last international match. Mr Saikia said, there has been no such discussion. <><><>**CHIRAG/PTI/0527 HRS**

**PARAS EP-II 17.07.2026**

**GARIFIELD SOBERS - DIES**

West Indies cricket legend Sir Garfield Sobers passed away today at the age of 89. The death of the legendary cricketer was confirmed by his son Daniel. One of the finest all-rounders the game has ever seen, Sobers played 93 Tests

and scored 8,032 runs at 57.78 with 26 centuries and 30 half-centuries between March 1954 to April 1974. A left-handed batter and also a left-arm fast medium pace bowler, Sobers claimed 235 wickets in Test cricket. He played in a solitary ODI, taking one wicket. He was also the first-ever batter to have hit six sixes in an over in First-Class cricket, playing for Nottinghamshire against Glamorgan in 1968.<><>**RUPESH/PTI/2100 HRS**